క్లుప్తంగా

ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలి



బాబాయ్ హోటల్‌ను ప్రారంభిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: భోజనప్రియులకు సరసమైన ధరలతో పాటు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో బుధవారం బాబాయ్ హోటల్‌ను ఆయన టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, హోటల్ నిర్వాహకులు శ్రీనివాస్‌రావు, సురేష్ రెడ్డి, లోకేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై కమిషనర్ ఆరా



సర్వే వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్

బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బుధవారం బోడుప్పల్ కమిషనర్ రామలింగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అవకతవకలనకు తావు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్‌రెడ్డి, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ



కార్యక్రమంలో పాల్గొన్న సుదర్శన్‌రెడ్డి

బోడుప్పల్: మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బోడుప్పల్‌లో బుధవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. జిల్లా కార్యదర్శి కూరపాటి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు తుప్పత్ ఆనంద్, నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

బోడుప్పల్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బుధవారం అంబేద్కర్ కాలనీ మహిళలు 40 మందికి 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. సీసీఎంబీ కాలనీ అధ్యక్షులు రవీంద్రబాబు, నాయకులు మహేష్, నాగయ్య, మల్లేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్‌కు స్వచ్ఛభారత్ అవార్డు

మేడిపల్లి: స్వచ్ఛభారత్ మిషన్ 2.0లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మరో అవార్డును సొంతం చేసుకుంది. సుస్థిర సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పద్ధతులను ప్రోత్సహించి, సుస్థిర వాతావరణాన్ని నిర్మించింది. పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచింది. ప్రజారోగ్యం, ప్రకృతి పరిరక్షణలో మేయర్ అమర్‌సింగ్ కృషితో అవార్డు రావడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మేయర్ మాట్లాడుతూ..ఇది కేవలం తన ఒక్కరి కృషి మాత్రమే కాదని, మున్సిపల్ సిబ్బంది, అధికారుల కృషి కూడా ఉందని స్పష్టం చేశారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బుధవారం నాట్య గురువు సాత్విక శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. లింగాష్టకం, బాలకనకయ్య, చిన్నశిశువు, అన్నపూర్ణ, అల్లో నేరళ్లో, పేరణి కొత్వం తదితర ప్రదర్శనలతో కళాకారులు మెప్పించారు.

ఏళ్ల నిరీక్షణకు తెర!

అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు

- సంక్రాంతి నుంచి కొత్త దరఖాస్తుల స్వీకరణ
- ప్రజాపాలన దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులు.
- నగర శివారులో వచ్చినవి 3.89 లక్షలు



సాక్షి, సిటీబ్యూరో: పేద ప్రజల ఆహార భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుల ద్వారా రాయితీపై బియ్యం, ఇతర వస్తువులు అందిస్తున్నాయి. గత ప్రభుత్వం రేషన్‌కార్డుల జారీపై దృష్టి సారించకపోవడంతో దరఖాస్తుదారులు ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నారు.

ఆరేళ్లుగా కార్డుల జారీ నిలిపివేత..

నగర శివార్లలో ఆరేళ్లుగా పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేశారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు వేలల్లో ఉన్నారు. కార్డుల్లో మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. 2018లో కేవలం ఒకసారి మాత్రమే కొన్ని కార్డులను జారీచేసి పలు కారణాలతో నిలిపివేశారు. పదేళ్లుగా కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న వారు, కార్డుల్లో పిల్లల పేర్లు నమోదు చేయాల్సిన వారంతా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.

లబ్ధిదారుల్లో అయోమయం..

రేషన్ కార్డుల జారీ కాకపోవడంతో రేషన్‌కార్డుతో పాటు వచ్చే ఆరోగ్యశ్రీ సేవలను పొందలేకపోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులను ముడిపెట్టడంతో కార్డులు లేని వారిలో అయోమయం నెలకొంది. ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో కార్డులు లేని వారు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ ప్రకటనతో హర్షం..

కొత్తగా వివాహాలు చేసుకున్న వారికి అర్హత ఉన్నా.. రేషన్‌కార్డులు లేకపోవడంతో ఆహార భద్రతా పథకంతో పాటు పలు పథకాలకు దూరమవుతున్నారు. తాజాగా ప్రభుత్వ ప్రకటనతో దరఖాస్తుదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

◆ మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో ప్రస్తుతం 10,82,348 రేషన్ కార్డులు ఉండగా, 35,40,883 మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఇందులో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 5,32,938 రేషన్‌కార్డులు ఉండగా.. 17,18,351 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఏళ్లుగా రేషన్ కార్డులు అందకపోవడంతో కొంతమంది అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రజాపాలనలో..

ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించింది. నగర శివారు 3.89 లక్షల దరఖాస్తులు పౌరసరఫరాలశాఖ అధికారులకు చేరాయి. తాజాగా సంక్రాంతి నుంచి కొత్త కార్డులను జారీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో మరోసారి స్వీకరించే అవకాశాలున్నాయి. ఈ ప్రక్రియ కోసం అవసరమైన మార్గదర్శకాలు జనవరి మొదటి వారానికి కొలిక్కి రానున్నాయి.

ఆదేశాలు రాగానే....

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే కొత్తరేషన్ కార్డుల జారీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికార వర్గాలు ప్రకటించాయి. ప్రభుత్వ నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని అధికారులు చెబుతున్నారు.

రేషన్‌కార్డులు ప్రామాణికం..

ఉచిత బియ్యంతో పాటు ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసి, ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డులను జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వాటి కోసం.. దరఖాస్తు చేసుకున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.

క్రిస్మస్ శోభ



మీర్‌పేట్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



క్రైస్ట్ కింగ్‌డమ్ చర్చ్‌లో..



అల్వాల్ సెయింట్ ఆంథోని చర్చ్‌లో..

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల పరిధిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఏసుక్రీస్తు సందేశాన్ని పాస్టర్లు వినిపించి, సమాజ శాంతికి తోడ్పడాలని సూచించారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం



సెయింట్ సిసీలియా చర్చ్‌లో గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు



క్రిస్మస్ కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేత శ్రీధర్



శాంతాక్లాజ్ వేషధారణలో..



గాంధీనగర్‌లో మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ



మల్లికార్జుననగర్ వెస్లీ చర్చిలో పాస్టర్ సందేశం



పాస్టర్ ఏలియాను సన్మానిస్తున్న హిల్‌చర్చ్ కమిటీ



రామకృష్ణ విద్యాభవన్ పాఠశాలలో..

ఐక్యంగా ఉంటేనే బలపడతాం

కాప్రా: పద్మశాలీలు ఐక్యంగా ఉంటేనే బలపడతామని అఖిలభారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. బుధవారం కాప్రా డివిజన్ మార్కండేయనగర్‌లోని పద్మశాలీ సంక్షేమం సంఘం భవన్‌లో కాప్రా పద్మశాలీ సంక్షేమ సంఘం 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సత్కరించారు. రాష్ట్ర కన్వీనర్ బాబురావు, అధ్యక్షుడు రాజ్‌కుమార్, వ్యాపారవేత్త పట్టాభి, అధ్యక్షురాలు రూప, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు ప్రవళిక, కాప్రా అధ్యక్షులు మల్లయ్య, కార్యదర్శి ముత్యాలు, కోశాధికారి ఆనందం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘం ప్రతినిధులు

మౌలిక వసతుల కల్పనకు కృషి

బోడుప్పల్: దశల వారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. 18వ డివిజన్ పరిధిలో బుధవారం పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. కార్పొరేటర్ పులకండ్ల హేమల తాజంగారెడ్డి, కాలనీవాసులు యాదయ్య, ప్రభు, ప్రభాకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ నేత అటల్‌జీ

ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి

ఉప్పల్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను ఉప్పల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. రావుల బాలకృష్ణ, లక్ష్మణ్, డా.శిల్పా, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామంతాపూర్ : నెహ్రూనగర్ చౌరస్తాలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: మల్కాజిగిరి చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నేతలు డా. నర్సింహగౌడ్, ఆనంద్, రామక్రిష్ణ వితోబా, వరలక్ష్మి, రాజు, శ్రీకాంత్, వెంకట్‌యాదవ్, గణేష్ పాల్గొన్నారు. కార్పొరేటర్ శ్రవణ్ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో నాయకులు రాంబాబు, శ్రీనివాస్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.



యాప్రాల్ జయంతి వేడుకల్లో బీజేపీ నేతలు

మల్లాపూర్: నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ హాజరయ్యారు. రవినాయక్, నర్సింగ్‌రావు, గోపాల్‌గౌడ్, మోహన్‌రెడ్డి, అనితరెడ్డి, అభిషేక్‌గౌడ్, నవీన్, చంద్రమౌళి, అంజి, యోగేశ్వర్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్, శ్రీధర్‌రెడ్డి, రాజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణగౌడ్, శేఖర్, శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.



మల్కాజిగిరి చౌరస్తా, నాగరాజు ఆధ్వర్యంలో..

అల్వాల్: నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌లో డాక్టర్ సత్యానారాయణబాబు, పర్వతాలు, పరమేష్, సంజయ్‌లాల్, శర్మ, వెంకటేష్, కొండల్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు. వాజ్‌పేయ్‌నగర్‌లో గోపు రమణారెడ్డి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు హాజరయ్యారు. కార్పొరేటర్లు సునీత , శ్రావణ్‌కుమార్, నేతలు భానుప్రకాష్, మహేష్ పాల్గొన్నారు.



ఉప్పల్ మహంకాళి దేవాలయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు



శివపురికాలనీలో కార్పొరేటర్ శ్రవణ్

గౌతంనగర్: బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఎస్.లక్ష్మణ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌ముదిరాజ్, గణేషన్, ప్రకాష్, శ్రీనివాస్, బాలసుబ్రమణ్యం, బలరామ్, మంజుల, స్వర్ణలత, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడికి బిల్వపత్రాల అర్చన

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానంలో బుధవారం ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. బిల్వదళం (పత్రం) అంటే పరమేశ్వరుడికే ముఖ్యమని భావిస్తుంటామని, లక్ష్మీదేవి కూడా బిల్వదళంలో కొలువై ఉంటుందన్నారు. స్వామివారి అర్చనలో సైతం బిల్వపత్రార్చనప్రియాయనమః అని కొలుస్తామని చెప్పారు.

◆ ధనుర్మాసంలో బిల్వపత్రాలతో పూజించవచ్చునని, స్వామి వారికి బిల్వపత్రాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అర్చకులు తులసీరమణాచార్యులు, ఈవో రవీందర్‌రెడ్డి, క్లర్క్ సుధాకర్, భక్తులు పాల్గొన్నారు. నేడు స్వామివారికి చందన సేవ నిర్వహిస్తామని ఈవో ప్రకటించారు.

జయగిరి ఆలయంలో సుదర్శనహోమం..

గౌతంనగర్: ధనుర్మాసం సందర్భంగా గౌతంనగర్‌లోని జయగిరి శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో బుధవారం దర్శనహోమం, పలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు రఘుకిరణాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



బిల్వపత్రాల అలంకరణతో స్వామివారు

అయ్యప్ప నామస్మరణతో సకల శుభాలు

రామంతాపూర్ : ఎండోమెంట్ కాలనీలోని అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ శ్రీవాణివెంకట్‌రావు హాజరై బుధవారం స్వాములకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కఠిన నియమాలతో అయ్యప్పదీక్ష చేసిన స్వాములకు ఆరోగ్యం, ఆనందం సిద్ధించి అన్ని శుభాలే కలుగుతాయన్నారు. రాజేష్, స్వామి ఇతర స్వాములు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ..

గౌతంనగర్: గౌతంనగర్‌కు చెందిన మోహన్‌రాజు గురుస్వామి ఆధ్వర్యంలో గౌతంనగర్ కాలనీలో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీసాయిశ్రీనివాస క్యాటరింగ్ నిర్వాహకులు వై. శ్రీనివాస్‌రావు భజన బృందం ఆలపించిన అయ్యప్ప భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి.



మన్నె సుబ్రహ్మణ్యంకు నివాళి

కాప్రా: ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం అంత్యక్రియలు ముగిశాయి. మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన ఆయన అంత్యక్రియలు బోగారంలోని తన ఫామ్‌హౌస్‌లో బుధవారం ముగిశాయి. కడసారి చూసేందుకు పారిశ్రామిక, రాజకీయ ప్రముఖులు అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. 34 ఏళ్ల క్రితం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుంచి నగరానికి వచ్చి స్థిరపడ్డారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఎంపవర్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీగా, ఈసీఐఎల్‌లోని ఓ ఆసుపత్రి చైర్మన్‌గా ఉన్న సుబ్రహ్మణ్యం ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పారిశ్రామిక వేత్తగా మంచి పేరున్న సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండేవారని పలువురు కొనియాడారు.

గుర్తు తెలియని మహిళ మృతి

కుషాయిగూడ: ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతవారం రోజులుగా కుషాయిగూడ వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉంటుందని స్థానికులు సమాచారం ఇచ్చారు. ఆమె పేరు శాంతమ్మగా తనకు మతిస్థిమితం లేదని గుర్తించారు. అనారోగ్యంగా ఉన్న ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించి, అనంతరం చర్లపల్లిలోని ఓల్డేజ్ హోమ్‌లో చేర్పించారు. తిరిగి అనారోగ్యానికి గురై మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.



శాంతమ్మ (ఫైల్)